
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

3★★
జగిత్యాల
జిల్లా వార్తలు
మంగళవారం 12 మార్చి 2024



వ్యసనాలకు దూరంగా ఉండాలి

జగిత్యాల, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): గంజాయి సేవించి జీవితం నాశనం చేసుకోవద్దని, యువత వ్యవసాలకు దూరంగా ఉండాలని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ అన్నారు. గంజాయి సేవిస్తూ పట్టుబడి పట్టణంలోని సబ్ జైల్‌లో ఉన్న పలువురికి సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా టీఎస్ నాబ్ కోఆర్డినేటర్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ జైలర్ మొగిలేష్ పాల్గొన్నారు.

నిరాశ్రయులకు నీడ కరువు

- షెల్టర్ జోన్లు లేక అనాథల అవస్థలు
- ఎండాకాలంలో మరింత ఇక్కట్లు
  జగిత్యాలలో స్థలం కేటాయించినా... జరగని నిర్మాణం
- అధికారులు దృష్టి సారిస్తేనే మేలు



జగిత్యాల, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): పట్టణాల్లో నిరాశ్రయులకు నీడ చూపాల్సిన కార్యక్రమం నిరాదరణకు గురవుతోంది. ప్రస్తుతం రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతోంది. సొంత గూడు లేని చాలా మంది రహదారులు, దుకాణాల వద్ద సేద తీరుతుంటారు. వారికి స్థానిక సంస్థల ఆధ్వర్యంలో గూడు, వసతి కల్పించాలన్నది 'షెల్టర్ ఫర్ హోమ్ లెస్' ముఖ్య ఉద్దేశం అయినప్పటికీ ఆచరణకు నోచుకోవడం లేదు. మున్సిపల్ కేంద్రాల్లో ప్రతీ నిత్యం ఫుట్‌పాత్‌లు, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, ఆసుపత్రుల పరిసరాల్లో నిరాశ్రయులు నిద్రిస్తున్నారు. ఇలాంటి వారు జనాభాలో ఒక శాతం ఉంటారని అంచనా ఉంది. వీరికి ప్రభుత్వాలు తాత్కాలికంగా వసతి కల్పించాలని న్యాయ స్థానాలు, కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలున్నాయి. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లో షెల్టర్ జోన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

నిర్మాణం కాని షెల్టర్ జోన్లు...

2013లో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో జారీ అయిన మార్గదర్శకాలు స్వరాష్ట్రంలోనూ అమలవుతున్నాయి. నిబంధనల ప్రకారం 50-100 మందికి ఒక షెల్టర్, వ్యక్తికి 50 చదరపు అడుగుల స్థలం ఉండేలా వసతి కల్పించాలి. షెల్టర్ జోన్ల కోసం ప్రభుత్వ స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని గతంలో సీడీఎంఏ కోరినప్పటికీ జిల్లాలో జగిత్యాల మినహా ఎక్కడా అమలుకు నోచుకోలేదు. పట్టణం పరిధిలో 800 గజాల స్థలాన్ని గుర్తించి మెప్మా అధికారాలకు అప్పగిస్తే వారు సీడీఎంఏకు భవనం కోసం ప్రతిపాదనలు పంపిస్తారు. ఆ శాఖ విడుదల చేసే సుమారు రూ. 40 లక్షలతో నిరాశ్రయులకు షెల్టర్‌జోన్ నిర్మిస్తారు.

మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు...

పట్టణాల్లో షెల్టర్‌జోన్‌కు మెప్మా ఆధ్వర్యంలో మేనేజ్‌మెంట్ కమిటీ, కార్యనిర్వాహక కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. షెల్టర్‌జోన్ ఉన్న మున్సి పాలిటీల్లో కార్యనిర్వాహక, మేనేజ్‌మెంట్ కమిటీలు తప్పనిసరిగా ఉండాలి. ఇందులో సంబంధిత మున్సిపల్ కమిషనర్, మెప్మా, పోలీసులు, ట్రాఫిక్, స్థానిక ప్రజాప్రతినిధికి చోటు కల్పించాల్సి ఉంటుంది. పట్టణాల్లో ఎక్కడైనా నిరాశ్రయులుంటే వారిని గుర్తించి షెల్టర్ జోన్‌లో ఆశ్రయం కల్పించాలి. వారికి కావాల్సిన వసతి సౌకర్యాలు కల్పించాలి. జిల్లా వ్యాప్తంగా ఇవేవీ ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు.

జగిత్యాలలో స్థలం కేటాయించినప్పటికీ...

జగిత్యాల మున్సిపల్‌లో షెల్టర్‌జోన్ ఏర్పాటు కోసం నాలుగేళ్ల క్రితం స్థలం కేటాయించారు. పట్టణానికి దూర ప్రాంతంలో ఉన్న టీఆర్ నగర్‌లో కేటాంచిన 800 గజాల స్థలంలో షెల్టర్ జోన్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఇందుకు అవసరమైన రూ. 40 లక్షల నిధులు సైతం మంజూరు అయ్యాయి. సంబంధిత నిధులతో అధికారులు టెండర్లు పూర్తి చేసి కాంట్రాక్టర్‌కు నిర్మాణ బాధ్యతలను అప్పగించారు. సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో షెల్టర్ జోన్ ఏర్పాటు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైంది.

తాత్కాలికంగా మండల పరిషత్ కార్యాలయం సమీపంలో గల ఓ అద్దె భవనంలో షెల్టర్ జోన్ కొనసాగిస్తున్నామని అధికారులు అంటున్నారు. సంబంధిత కేంద్రం గురించి పెద్దగా ఎవరికీ తెలియకపోవడంతో నిరుపయోగంగానే ఉంటుంది. ఇందుకు అవసరమైన ప్రచారం అధికారులు చేయడం లేదు.

పొరుగు ప్రాంతాల నుంచి రాకపోకలు..

జిల్లాకు పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి రైలు సదుపాయం ఉండడంతో ఎక్కడెక్కడి నుంచో వస్తున్న వారిలో కొందరు రహదారులపై నిద్రిస్తున్నారు. జగిత్యాలతో పాటు కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీలల్లోనూ నిరాశ్రయులున్నారు. వారిలో కొందరు ఏ ఆధారం లేని వారు అయితే మరికొందరు కుటుంబ నిరాదరణకు గురైన వారు ఉంటున్నారు. ఇలాంటి వారిని కేంద్రాల్లో చేర్చి వారి వివరాలు సేకరించాల్సి ఉంటుంది. ఎవరికైన ఆధార్ లేకుంటే కార్డు ఇప్పించడం, అర్హతలను బట్టి ఆహార భద్రతా కార్డు, ఆసరా ఫించన్ వంటి సంక్షేమ పథకాలు వర్తింపజేయాల్సి ఉంటుంది. ఆరోగ్య శిబిరాలతో అవసరమైన వారికి వైద్య సేవలు అందించాలి. దీంతో వారందరూ ప్రభుత్వ పర్యవేక్షణలోకి వచ్చే అవకాశాలున్నాయి.

ఎండాకాలంలో అధిక కష్టాలు..

ప్రతీ సంవత్సరం వేసవిలో రోడ్లపై అనాథలు, నిరాశ్రయులు వడదెబ్బతో మృత్యువాత పడుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో ఈ పరిస్థితి ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు అంటున్నారు. వర్షాకాలం, చలి కాలంలలోనూ చలి తీవ్రతకు తట్టుకోలేక నిరాశ్రయులు అవస్థలు ఎదుర్కొంటుంటారు. ప్రస్తుత వేసవి సీజన్‌లో రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశాలున్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా నిరాశ్రయులుంటారు. వీరు రాత్రి కాగానే బస్టాండులు, రైల్వేస్టేషన్ల ప్రాంగణానికి వచ్చి అక్కడే ఉంటారు. అదేవిధంగా పట్టణాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చి వెళ్తుండే వారికి సైతం అనుకూలంగా ఉండే విధంగా షెల్టర్ జోన్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

పత్తాలేని ఏర్పాటు..

నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగిస్తే మూడు షిఫ్టులలో కేర్ టేకర్, ఒక మేనేజర్ పర్యవేక్షణలో తాగు నీరు, పడకలు, స్నానపు గదులు, మరుగుదొడ్లు, సామాన్లు భద్రపరుచుకునే ర్యాకులు వంటి సదుపాయాలు కల్పించాలి. దాతల సహకారంతో భోజన వసతి కల్పించడానికి ప్రయత్నించాలి. ఆశ్రయం పొందుతున్న వారు వంట చేసుకుంటామంటే గ్యాస్ పొయ్యి సమకూర్చాల్సి ఉంటుంది. ప్రతీ మున్సిపాలిటీలో ఒక కేంద్రాన్ని ప్రభుత్వం నిర్మించాలి. వీటిని పూర్తిగా ఉచితంగా ఉపయోగించుకోవచ్చును. కాగా జిల్లాలో ఎక్కడా శాశ్వత భవనం ఒక్కటీ నిర్మించలేదు.

మిగిలిన మున్సిపాలిటీల్లో షెల్టర్ జోన్‌ల ఏర్పాటు పత్తాలేకుండా పోయాయి.

షెల్టర్ జోన్‌ల ఏర్పాటుపై దృష్టి సారిస్తాం

శ్రీనివాస్ గౌడ్, ఏవో మెప్మా, జగిత్యాల



జిల్లాలో నిరాశ్రయులకు షెల్టర్ జోన్ ఏర్పాటుపై దృష్టి సారిస్తాము. గతంలో టీఆర్‌నగర్‌లో స్థలం కేటాయించినప్పటికీ భవన నిర్మాణం జరగలేదు. ప్రస్తుతం జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం ఎదుట గల అద్దె భవనం పై అంతస్తులో షెల్టర్ జోన్ తాత్కలికంగా నిర్వహిస్తున్నాము. గతంలో మున్సిపల్ టౌన్ హాలులో నిర్వహించినప్పటికీ పలు కారణాల వల్ల అక్కడి నుంచి మార్పు చేయడం జరిగింది. జిల్లా కేంద్రంతో పాటు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన మున్సిపాలిటీల్లో షెల్టర్ జోన్ ఏర్పాటుకు కృషి చేస్తాము.

ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



మాట్లాడుతున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడంపై అవగాహన అవసరమని, ఇందుకు ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు, సిబ్బందితో కలిసి ప్రకృతి వైపరిత్యాలను, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టాలు సంభవించకుండా సహకారం అందించడం, ముందస్తు చర్యలు తీసుకోవడంపై అవగాహన కల్పించడానికి ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వారం రోజుల పాటు పర్యటించనున్నట్లు తెలిపారు. ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ రాజేంద్ర కుమార్ నేతృత్వంలో ధర్మపురిలో ఈనెల 12వ తేదిన, జగిత్యాల ఎన్‌సీసీ విద్యార్థులకు ఈనెల 13వ తేదిన, వెల్గటూరులో ఈ నెల 14వ తేదిన, నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదిన, రాయికల్‌లో 16న, బీర్పూర్‌లో 17న అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ రాజేంద్ర కుమార్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

ప్రజావాణి దరఖాస్తులను అధికారులు త్వరితగతంగా పరిష్కరించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆదేశించారు. సోమవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఆమె హాజరై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల వద్ద నుంచి 47 దరఖాస్తులను స్వీకరించారు. ఆర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర పాల్గొన్నారు.

సీఎంఆర్ బకాయిలు త్వరగా చెల్లించాలి

అదనపు కలెక్టర్ పర్స రాంబాబు

జగిత్యాల, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ బకాయిలను రైస్ మిల్లర్లు త్వరితగతిన చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ పర్స రాంబాబు ఆదేశించారు. సోమవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో రా రైస్ మిల్లర్లు, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో యాసంగి 2022-23, వానాకాలం 2023-24 సీజన్‌లకు సంబంధించిన సీఎంఆర్ చెల్లింపులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2022-23 యాసంగి సీజన్ సీఎంఆర్ బియ్యాన్ని మే 15వ తేదీలోపు చెల్లించేందుకు గడువు పెంచామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు సీఎంఆర్‌ను అప్పగించాలని అన్నారు. 2023-24 వానాకాలం సీజన్‌కు చెందిన ధాన్యం మిల్లింగ్ ప్రారంభించి సీఎంఆర్ చెల్లించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి వెంకటేశ్వర్‌రావు, జిల్లా మేనేజర్ హతీరాం, పలువురు రా రైస్ మిల్లర్లు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

● జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పర్స రాంబాబును సోమవారం పలువురు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

అంజన్నకు చెరుకు రైతుల పూజలు

మల్యాల, మార్చి 11: ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. ముడుపు మొక్కులు చెల్లించుకొని పూజలు నిర్వహించారు. చెరుకు రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి ఆధ్వర్యంతో మూతపడిన షుగర్ ఫ్యాక్టరిని తెరవాలని ఉద్యమాలు చేయడమే కాకుండా గత జూన్ నుంచి నారాయణరెడ్డి షుగర్ ఫ్యాక్టరీ తెరుచుకునే వరకు తలనీలాలు పెంచుతానని దీక్ష భూనారు. ఇటీవల ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు షుగర్ ఫ్యాక్టరీ సందర్శించి తెరిపించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇవ్వడంతో చెరుకు రైతులతో వచ్చిన నారాయణరెడ్డి సోమవారం తలనీలాలు సమర్పించి ముడుపు మొక్కులు చెల్లించుకున్నాడు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకిట సత్యంరెడ్డి, పన్నాల తిరుపతిరెడ్డి, దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, గడ్డం నర్సింహరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, సతీష్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, లక్ష్మణాచారీ, రవీంధర్‌రెడ్డి, కట్కం వినయ్, నల్ల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు


కొండగట్టు అంజన్న ఆలయంలో పూజలు చేస్తున్న రైతులు

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాకు గోల్డ్ మెడల్స్

ధర్మపురి, మార్చి 11: పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు మూడు గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ సాధించారు. హైదరాబాద్‌లో ఈ నెల 9, 10వ తేదీల్లో పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. జూనియర్ మహిళా విభాగంలో ఓవరాల్ రన్నర్ ఆప్ విజేతగా నిలిచారు. ధర్మపురి మండలంలోని మగ్గిడి మాడల్ స్కూల్‌కు చెందిన భూక్యా శ్రావణి 47వ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. స్ట్రాంగ్ ఉమెన్ అవార్డు గెలుచుకుంది. బాయ్స్ విభాగంలో పుట్టకొక్కుల శ్రావణ్‌కుమార్ సిల్వర్ మెడల్ సాధించారు. వారందరిని మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ముత్యం బుచ్చన్న, పీడీ రాజేందర్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

అనుమానంతోనే యువకుడి హత్య

- తాట్లవాయి యువకుడి హత్యపై వీడిన మిస్టరీ
- నిందితుడి అరెస్టు చూపిన డీఎస్పీ



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

రాయికల్, ఫిబ్రవరి 11: తాట్లవాయి యువకుడి హత్యపై మిస్టరీ వీడింది. సోమవారం నిందితుడిని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ అరెస్టు చూపించారు. రాయికల్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. మండలంలోని తాట్లవాయి గ్రామానికి చెందిన నాగెల్లి సురేష్ (24)ను వరుసకు అన్న అయిన నాగెల్లి భూమేష్ కత్తితో నరికి చంపివేసి బావిలో పడేశాడని డీఎస్పీ తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల మేరకు.. సురేష్, భూమేష్ వరుసకు అన్నదమ్ములు. వీరు ఇరుగుపొరుగునే ఉంటారు. ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లిన భూమేష్ భార్యపై అనుమానం పెట్టుకున్నాడు. అందుకు కారణంగా సురేష్ తరచూ ఆమెతో చనువుగా మాట్లాడటం భూమేష్‌కు ఇష్టం లేదు. ఈ విషయంలో సురేష్‌ను పలు మార్లు హెచ్చరించాడు. పద్ధతి మార్చుకోవాలని, లేదంటే చంపుతానని బెదిరించాడు. అయినా సురేష్ పద్ధతి మార్చుకోకపోవడంతో 2023, అక్టోబర్‌లో స్వదేశం వచ్చిన భూమేష్ సురేష్‌ను చంపాలని ప్లాన్ వేసుకున్నాడు. దుబాయ్‌లోనే పదునైన కత్తి కొనుగోలు చేసి తీసుకొచ్చాడు. ఈనెల 7న ఇంట్లో నుంచి తన ద్విచక్ర వాహనంపై పొలానికి వెళ్తున్న సురేష్‌ను గమనించాడు. దారి మధ్యలో బైక్‌ను అడ్డగించి తనను కూడా పొలం వరకు తీసుకెళ్లాలని కోరాడు. పొలం గట్టు వరకు వెళ్లగానే భూమేష్ అదును చూసి తాను వెంట తెచ్చుకున్న పదునైన కత్తితో సురేష్‌ను విచక్షణారహితంగా పొడిచాడు. అనంతరం అక్కడే బావిలో తోసాడు. నిందితుడి సెల్‌ఫోన్ కూడా అదే బావిలో పడిపోయినట్లు తెలిపారు. అనంతరం అక్కడి నుంచి ఇంటికి వెళ్లిన నిందితుడు స్నానం చేసి తన స్నేహితులతో కలిసి వేములవాడ జాతరకు వెళ్లాడని డీఎస్పీ వివరించారు. మృతుని తల్లి లక్ష్మి భూమేష్‌తో పాత పగలు ఉన్నాయని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులకు భూమేష్ సోమవారం తన ఇంటి వద్ద ఉదయం పట్టుబడినట్లు డీఎస్పీ చెప్పారు. భూమేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా హత్య తానే చేశానని ఒప్పుకున్నట్లు తెలిపారు. కేవలం అనుమానంతోనే యువకుడి హత్య జరిగిందని నిందితుడు భూమేష్‌ను సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరి చినట్లు తెలిపారు. సమావేశంలో జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్సై అజయ్ పాల్గొన్నారు.

మున్ముందు కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తారు

బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, మార్చి 11: రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీసే పరిస్థితి వస్తుందని మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని ఎస్‌హెచ్ గార్డెన్స్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అబద్దాలు, మోసాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ గురించి తెలంగాణ ప్రజలకు అర్థం అవుతుందన్నారు. ఆచరణకు నోచుకోని ఆరు హామీలను ఇచ్చిందని, పింఛన్, కల్యాణలక్ష్మి, తులం బంగారం, దళితబంధు గురించి ప్రజలు అడగాల న్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి తనకు కేసీఆర్ అవకాశం ఇచ్చాడన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గాన్ని గొప్పగా తీర్చిదిద్దిన ఘనత కొప్పుల ఈశ్వర్‌కే దక్కిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఈశ్వర్‌ను మెజార్టీతో ఎంపీగా గెలిపిద్దామని ఆమె తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వ కుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ నియోజ కవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, జడ్పీటీసీ బత్తిని అరుణ, రైతుబంధు మండల అధ్యక్షులు సౌళ్ల భీమయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరు రాజేష్‌కుమార్, వైస్ ఎంపీపీ గడ్డం మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మొగిలి శేఖర్, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజేష్ పాల్గొన్నారు.

పెగడపల్లి : రైతులకు పంట పొలాలకు సాగు నీరు సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ వివిధ విభాగాల బాధ్యులతో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరుగగా కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి సాదించిందని, ముఖ్యంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి సాగునీటితో పాటు విద్యుత్ సరఫరాలో రైతుల కు ఇబ్బందులు లేకుండా పాలన సాగించామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు రమణారావు, లక్ష్మణ్‌రావు, లోక మల్లారెడ్డి, గంగాధర్, కరుణాకర్ రావు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, స్వామి పాల్గొన్నారు.

బుగ్గారం: బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పదేళ్ల సస్యశ్యామలంగా మార్చిన తెలంగాణను వంద రోజుల్లోనే కరెంట్ కోతలు, నీళ్లు లేని తెలంగాణగా మార్చి సీఎం రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలుస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మండల అధ్యక్షుడు గాలిపల్లి మహేష్, మాజీ మండల అధ్యక్షుడు మల్లేషం, మండల యూత్ అధ్యక్షులు కట్ల రాజేందర్,మండల కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్, నాయకులు పాల్గొన్నారు.


ధర్మపురిలో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్



క్రేన్ డబ్బా తెగి వ్యవసాయ కూలీ మృతి


రెడ్డి కుమారస్వామి మృతదేహం

భీమదేవరపల్లి, మార్చి 11: ప్రమాదవశాత్తు క్రేన్ డబ్బా తెగి ఓ వ్యవ సాయ రైతు కూలీ మృతి చెందాడు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో మారుపాక రాజమౌళి అనే రైతు వ్యవసాయ బావిలో రెడ్డి కుమారస్వామి (53) అనే రైతు పూడిక తీస్తున్నారు. క్రేన్ డబ్బాలో సోమవారం ఉదయం ఇద్దరు కూలీలు బావిలోకి దిగారు. రెడ్డి కుమారస్వామి కూడా బావిలోకి దిగేందుకు క్రేన్ డబ్బాలో బావిలోకి వెళ్తున్నాడు. క్రేన్ డబ్బా ప్రమాదవశాత్తు బావిలో పడి రెడ్డి కుమారస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారస్వామి భార్య రమాదేవి కళ్ల ముందే భర్త చనిపోవడంతో కన్నీరుమున్నీరుగా విలపించింది. శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి కుమారస్వామి ఐదేళ్ల క్రితం తన అత్తగారి ఊరు అయిన ముల్కనూర్‌కు జీవనోపాధికి వెళ్లాడు. అత్తగారి భూమితో పాటు మరొకరి వ్యవసాయ భూమి కౌలు తీసుకొని ఇతర కూలి పనులు చేసుకుంటూ కుమారస్వామి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతుడికి భార్య రమాదేవితో పాటు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

పశువుల అపహరణ : పోలీసులకు ఫిర్యాదు

తిమ్మాపూర్, మార్చి11: మండలంలోని మహాత్మానగర్‌లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పలు చోట్ల ఐదు పశువులను(ఆవులను) దొంగలించుకు వెళ్లారు. శ్రీ తాపాల నృసింహస్వామి దేవాలయములోని అర్చకులలైన వేంకటాద్రి స్వామి తను పెంచుకుంటున్న రెండు ఆవులను, స్థానికులు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డికి చెందిన ఒక ఆవు, ఎడ్ల లక్ష్మారెడ్డికి చెందిన ఒక ఆవు మొత్తం నాలుగు పశువులను ఇండ్ల సమీపంలో కట్టేసి ఉండగా ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ స్వామి, ఎల్ఎండి ఎస్సై చేరాలు తెలిపారు.

● వీణవంక: మండలంలోని పోతిరెడ్డిపల్లి వద్ద మానేరు వాగు నుంచి ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు టాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30
తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
అలంకార్ (ప్రతాప్) - లంగర్ హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | తాక్కూరి 70 - ఇసిఐఎల్
జెమిని - వరంగల్ | రీగా - నిజామాబాద్ | విష్ణురూ - కోదాడ
ఎస్2ఐ - వరంగల్ | వేణు - నిజామాబాద్ | జెపిహెచ్ఆర్ - కోదాడ
శ్రీదేవి - హన్మకొండ | జేబీర్ మాల్ - ఆర్మూర్ | గోల్డ్ - మంచిర్యాల
శ్రీనివాస - కరీంనగర్ | మురళి - రాయచూర్
ప్రతిమ - కరీంనగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
NAVODAYA PICTURES 9505093322, 9848028739

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
SRI VIJAYA FILMS

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
ఈశ్వర్ 70 - అత్తాపూర్ | సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | వైజయంతి 70 ఎంఎం - నాచారం
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ | అలంకార్ 70 - లంగర్‌హౌస్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | సంగీత 70 - ఆర్.సి.పురం | సాయిరంగ 70 - మియాపూర్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | శివశక్తి 70 ఎంఎం - కాప్రా | శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట | శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | శ్రీదేవి 70 - చిలకలగూడ
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
రంగా 70 ఎంఎం - జీడిమెట్ల | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ | గణేష్ 70 ఎంఎం - శంషాబాద్
మరియు మీ అభిమాన థియేటర్లలో
BHUVANESHWARI PICTURES

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI PICTURES 9885291789

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



DISTRIBUTION BY PVR INOX PICTURES

ఏపీలో చంద్రబాబుపై మరో కేసు

» అసైన్డ్ భూముల కేసులో ఏ-40గా చేర్చిన సీఐడీ

విజయవాడ, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): టీడీపీ అధినేత చంద్రబాబుపై రాష్ట్ర ప్రభుత్వం మరో కేసు నమోదు చేసింది. ఇప్పటి వరకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఫైబర్‌గ్రిడ్ కేసుల్లో నిందితుడిగా చేర్చిన సీఐడీ.. తాజాగా అసైన్డ్ భూముల కేసు ఎఫ్ఐఆర్‌లోనే గాక చార్జిషీటులోనూ నిందితుడి(ఏ-40)గా పేర్కొంది. రాజధాని అమరావతిలో వెలగపూడి, ఉద్దండరాయునిపాలెం, మందడం, రాయపూడి గ్రామాల్లో ఉన్న అసైన్డ్ భూములను బినామీ పేర్లతో కొనుగోలు చేశారని వరప్రసాదరావు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై మాజీ మంత్రి పి.నారాయణ, ఆయన కుటుంబ సభ్యులపై సీఐడీ గతంలో కేసులు (క్రైం నంబర్ 14/2020, 15/2020) నమోదు చేసింది. ఈ ఎఫ్ఐఆర్‌లలో ఎక్కడా చంద్రబాబు పేరు లేదు. ఇప్పుడు 14/2020 కేసులో ఆయనతో పాటు 22 మందిని నిందితులుగా పేర్కొంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో సోమవారం చార్జిషీటు, మెమో దాఖలు చేసింది. వీరిలో నారాయణ బంధువు పి.సుబ్రహ్మణ్యాన్ని ఏ-41గా చేర్చింది. వీరందరిపై ఐపీసీ 120బీ, 420, 506 రెడ్‌విత్ 120బీ సెక్షన్లు, అసైన్డ్ భూముల బదిలీ నిషేధం చట్టంలోని సెక్షన్ 7, ఎస్సీ, ఎస్టీ చట్టంలోని 3(1)(జీ), (2)(వీఏ) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. 2 కేసులకు సంబంధించి ఒకటే చార్జిషీటును కోర్టుకు సమర్పించారు. కాగా, యువగళం ముగింపు సభలో లోకేశ్ చేసిన రెడ్‌బుక్ వ్యాఖ్యలపై సీఐడీ వేసిన పిటిషన్‌పై విచారణ 21వ తేదీకి వాయిదా వేసింది. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలుకు ఆయన తరఫు న్యాయవాది లక్ష్మీనారాయణ సమయం కోరారు. ఈ కేసుకు సంబంధించిన పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. దీంతో న్యాయాధికారి హిమబిందు విచారణను 21వ తేదీకి వాయిదా వేశారు.

నేటి నుంచే రంజాన్


రంజాన్‌కు ముస్తాబైన మక్కా మసీద్

(మొదటి పేజీ తరువాయి)

ముస్లింలు భావిస్తారు. అలాగే ఎంతో శుభప్రదమైన ఈ నెలలో నరకలోక ద్వారాలు మూసుకుని, స్వర్గలోకపు ద్వారాలు తెరుచుకుంటాయని వారు నమ్ముతారు. దేవునిపై విశ్వాసాన్ని, భయభక్తులను, భక్తిశ్రద్ధలను తెలుపుకునేందుకు ముస్లింలు రోజా (ఉపవాస దీక్షలు) పాటిస్తారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తూ ఐదుపూటలా నమాజు, ఇషా తరువాత తరావీహ్ (ప్రత్యేక ప్రార్థనలే)తో పాటు అర్ధరాత్రి పూట తహజ్జుద్ నమాజ్ పేరుతో ఏకాంత ఆరాధనలో లీనమవుతుంటారు. చివరి పది రోజులలో ఎతేకాఫ్ పాటిస్తారు. అలాగే ధనవంతుడైన ప్రతి ముస్లిం దాన ధర్మాలకు అధిక ప్రాధాన్యమిస్తారు. తమ ఆస్తిలో రెండున్నర శాతం తీసి పేదలకు పంచిపెడతారు. నెల రోజుల అనంతరం నెలవంక దర్శనంతో ఉపవాస దీక్షలను ముగించి రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్)ను జరుపుకుంటారు. మరోవైపు రంజాన్ నెలవంక దర్శనంతో సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని పాతబస్తీలో మటన్, చికెన్ షాపులు, కూరగాయల మార్కెట్‌లు, కిరాణా షాపులు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

ముస్లింలకు సీఎం రంజాన్ శుభాకాంక్షలు

నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లింలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందని అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. ముస్లింల సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఆనాడు కేసీఆర్ పేషీలో

ఒక్క దళితుడున్నారా?

చిన్న సంఘటనపై బీఆర్ఎస్ విష ప్రచారం.. ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్, బీర్ల అయిలయ్య

హైదరాబాద్/న్యూఢిల్లీ/జగిత్యాల, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆయన పేషీలో ఒక్క దళితుడైనా ఉన్నారా అంటూ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు. యాదగిరిగుట్టలో జరిగిన చిన్న సంఘటనను చూపి ఏదో అయినట్లు బీఆర్ఎస్ సోషల్ మీడియా తప్పుడు చేస్తోందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు.. తెలంగాణ తొలి సీఎంగా దళితుడిని చేస్తానన్న కేసీఆర్.. చేశాడా అని ప్రశ్నించారు. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఆయన ఎలా అవమానించిందీ ప్రజలే చూశారన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు దళిత మంత్రులు ఎన్నిసార్లు కలవగలిగారని ప్రశ్నించారు. యాదగిరిగుట్టలో పూర్వమున్న వసతులనూ సీఎం రేవంత్ కల్పిస్తున్నారని.. గుట్టలో నిద్రచేసే వెసులుబాటు, కొబ్బరికాయలు కొట్టేందుకు ఏర్పాట్లు చేశారని విప్ అయిలయ్య అన్నారు. కాంగ్రె‌స్‌కు క్రెడిట్ దక్కుతుందని చెప్పి.. డిప్యూటీ సీఎం భట్టికి అవమానం జరిగిందంటూ బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తుందని దుయ్యబట్టారు. భట్టి కూర్చున్న కుర్చీ చిన్నగా ఉన్నందు వల్ల అలా కనిపిస్తోందని వివరణ ఇచ్చారు. మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చిన కేటీఆర్‌కు.. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్ అన్నారు. సీఎంను గురించి ఆయన పిచ్చిమాటలు మాట్లాడితే ఎర్రగడ్డ మెంటల్ ఆస్పత్రిలో చేర్పడం ఖాయమని వ్యాఖ్యానించారు. రేవంత్ గురించి అనవసర వ్యాఖ్యలు చేస్తే హైదరాబాద్‌లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల్లో సీఎం రేవంత్‌కు ఉన్న ఆదరణ చూసి కేటీఆర్ ఓర్చుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. 'బిడ్డా కేటీఆర్..! మా సీఎం రేవంత్‌పైన మాట్లాడే స్థాయి నీకుందా? నీ భాష మార్చుకోక పోతే బట్టలు ఊడదీసి ఉరికిస్తం.. నువ్వు మొగోనివైతే లోక్‌సభ ఎన్నికల్లో సిరిసిల్లలో మెజారిటీ తెచ్చి చూపించు!'అని సవాల్ విసిరారు. రేవంత్ పట్ల కేటీఆర్ మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందంటూ టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. కేసీఆర్ ఎక్కడ రాజకీయాలు మొదలుపెట్టి ఎక్కడ మంత్రి, డిప్యూటీస్పీకర్ అయ్యారో కేటీఆర్ చెప్పాలన్నారు. కేటీఆర్ ఇలాగే మాట్లాడితే తెలంగాణ ప్రజలు.. బీఆర్ఎస్‌కు ఉన్న ప్రతిపక్ష హోదా లేకుండా చేసి బయటకు పంపుతారన్నారు.


జగిత్యాల మునిసిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రెండ్రోజుల్లో గొల్లకురమల కార్పొరేషన్

గొల్ల, కురమల కార్పొరేషన్‌ను మరో రెండ్రోజుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఏర్పాటుతో గొల్ల, కురుమలకు లబ్ధి చేకూర్చుతుందన్నారు. గొల్ల కురుమలకు బీఆర్ఎస్ పదేళ్ల పాటు అన్యాయం చేసిందని మండిపడ్డారు. గొల్ల కురుమలకు 4 అసెంబ్లీ సీట్లు కేటాయించి.. అధికారంలోకి రాగానే కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్ నిలబెట్టుకుంటున్నారని వెల్లడించారు.

మోదీకి చిత్తశుద్ధి లేదు:వీహెచ్

ఓబీసీ ప్రధాని అని చెప్పుకొనే నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి బీసీలకు ఏం చెప్తారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ప్రశ్నించారు. కులగణన చేస్తామని ప్రకటించడానికి వస్తున్నారా? అని నిలదీశారు. ఓట్ల కోసం అయోధ్య రామమందిరం, కాశీ గురించి మాట్లాడడమే తప్ప బీసీల అభివృద్ధి పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో వీహెచ్ మాట్లాడుతూ.. కులగణన కోసం మోదీని ఓబీసీ ఎంపీల బృందం ఆధ్వర్యంలో నాలుగు సార్లు కలిసినప్పటికీ హామీ ఇవ్వలేదన్నారు. కాగా, జగిత్యాలలో ఇటీవల జరిగిన మునిసిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెబల్‌గా పోటీ చేసి విజయం సాధించిన అడువాల జ్యోతి లక్ష్మణ్ కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం జగిత్యాలలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

22 ఎకరాల నిషేధిత జాబితా భూమి..

ఎంపీ సంతోష్‌కు పట్టా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. "సంతోష్ అనే బీఆర్ఎస్ ఎంపీ, వారి కుటుంబానికి చెందినవారి పేరుమీద కూడా భూములున్నాయి. అప్పటివరకు 22(ఎ) కింద నిషేధిత జాబితాలో ఉన్న భూమి వారి పేరిట పట్టా అయింది. ఆ గ్రామంలో అందరి భూములూ నిషేధిత జాబితాలో ఉంటాయి. కానీ, ఆయనకు మాత్రం ఆ 22 ఎకరాలు పట్టా అయిపోయింది" అని కోదండరెడ్డి అన్నారు. ఎంపీ సంతోష్ భార్య, ఓ ఎమ్మెల్సీ, ఇద్దరు ఆ పార్టీ నేతలు కలిసి ఒకే గ్రామంలో నిషేధిత జాబితాలో ఉన్న 22 ఎకరాలను తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఈ నలుగురికి చెందిన ఒక కంపెనీ పేరుతో ఈ భూముల్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వెల్లడించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను ఎలా పట్టాలుగా మార్చుకున్నారనేందుకు ఇది ఒక్క ఉదాహరణ మాత్రమేనన్నారు. ఇలాంటి రిజిస్ట్రేషన్లపై తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. మరోవైపు వివాదరహితంగా ఉన్న 23 లక్షల ఎకరాలను వివాదాస్పద భూముల కేటగిరీ(బీ)లో చేర్చారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగనన్ని భూ కుంభకోణాలు ఇక్కడ గత ప్రభుత్వ హయాంలో జరిగాయని ధ్వజమెత్తారు. ఎవరినీ సంప్రదించకుండా గతంలో దివాళా తీసిన విదేశీ ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు అప్పగించారని కోదండరెడ్డి తెలిపారు. ఆ తర్వాత ఇదే కంపెనీ టెరాసీస్, క్వాంటెల్లాగా పేర్లు మార్చుకుందని వివరించారు. ఈ మూడు కంపెనీలు రాష్ట్రానికి చెందిన రామలింగరాజు కుటుంబీకుడు శ్రీగారి శ్రీధర్‌రాజు పేరిట ఉన్నాయని తెలిపారు. రామలింగరాజు కుటుంబానికి కేటీఆర్‌తో అవినాభావ సంబంధం ఉందన్నారు. ధరణి పేరుతో కేసీఆర్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, ఆ శాఖ మంత్రిగా కూడా ఉన్న గత సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ దీనికి ప్రధాన కారణమని కోదండరెడ్డి ఆరోపించారు. కేటీఆర్ తన కార్యాలయంలో ధరణికి సంబంధించి ప్రత్యేకంగా ఒక వ్యవస్థనే పెట్టుకున్నారని తెలిపారు.

17 వరకు స్పెషల్ డ్రైవ్..

ధరణి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రారంభించిన స్పెషల్ డ్రైవ్‌ను మరో వారం రోజులపాటు పొడిగించారు. దరఖాస్తులు భారీగా వస్తున్నందున దీనిని ఈ నెల 17 వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొంటూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు 2.45 లక్షల ధరణి దరఖాస్తులు పరిష్కారం దిశగా ఉన్నాయని తెలిపింది.

ప్రణీత్‌రావు ఎక్కడ?

» సిరిసిల్లలో పంజాగుట్ట పోలీసుల గాలింపు
» అదుపులోకి తీసుకున్నట్లుగానూ ప్రచారం?
» పథకం ప్రకారమే ట్యాపింగ్.. డేటా మాయం
» హార్డ్ డిస్క్‌ల ధ్వంసం కేసులో కీలక ఆధారాలు
» గత ప్రభుత్వ పెద్దల అండతో ఎస్ఐబీలో హవా
» ప్రతిఫలంగానే అడ్డదారిలో ఆయనకు పదోన్నతి?
» ప్రణీత్‌కు సహకరించిన అధికారుల్లో గుబులు

హైదరాబాద్ సిటీ, సిరిసిల్ల క్రైం, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సస్పెండైన డీఎస్పీ ప్రణీత్‌కుమార్ అలియాస్ ప్రణీత్‌రావు ఎక్కడ ఉన్నారనేది తెలియడం లేదు. ఫోన్‌లు స్విచ్ఛాఫ్ ఉండడంతో పాటు, అజ్ఞాతంలోకి వెళ్లినట్లు అనుమానిస్తూ ఆయనను పట్టుకునేందుకు హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సోమవారం వీరు సిరిసిల్ల వచ్చి స్థానిక శ్రీనగర్ కాలనీలో ప్రణీత్ అద్దెకు ఉంటున్న ఇంటి వద్ద రాత్రి వరకు పహారా కాసినట్లు తెలిసింది. ఓ దశలో అదుపులోకి తీసుకున్నారని, రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఏ సమయంలోనైనా హైదరాబాద్ తరలించే అవకాశం ఉందని ఊహాగానాలు వచ్చాయి. అయితే, ప్రణీత్ విషయం తమకు తెలియదని, పంజాగుట్ట పోలీసులకే సమాచారం ఉంటుందని సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పంజాగుట్ట పోలీసులు సైతం ప్రణీత్ ఇంకా దొరకలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) డీఎస్పీగా పనిచేస్తున్న ప్రణీత్ ఫిబ్రవరి 20న బదిలీపై సిరిసిల్ల డీసీఆర్బీలో చేరారు. రిపోర్టు చేసిన వెంటనే హైదరాబాద్ వెళ్లిపోయినట్లు తెలిసింది. ట్యాపింగ్ ఆరోపణలతో ఈ నెల 5న సస్పెండయ్యారు. కాగా, ఎస్ఐబీ కార్యాలయంలో.. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుసటి రోజు ప్రతిపక్ష నాయకుల ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించిన హార్డ్ డిస్క్‌లను ప్రణీత్ ధ్వంసం చేశారని ఆదివారం అదనపు ఎస్పీ రమేష్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ప్రణీత్‌తో పాటు, మరికొందరిపై పంజాగుట్ట స్టేషన్‌లో ఐపీసీ 409, 427, 201, 120(బి), సెక్షన్(3) ఆఫ్ పీడీపీపీ యాక్ట్, 65, 66, 70 ఆఫ్ ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదయ్యాయి.

పథకం ప్రకారం ఎస్ఐబీకి.. 'అద్భుత పనితీరు'తో డీఎస్పీ

గత ప్రభుత్వంలోని పెద్దలతో దగ్గరి బంధుత్వం ఉండడం, వారి అండతో ప్రణీత్ పథకం ప్రకారం ఎస్ఐబీకి వెళ్లి చక్రంతిప్పినట్లు పోలీసులు కీలక సమాచారం సేకరించారు. 2007 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ఆయన 2018లో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. అనంతరం ఎస్ఐబీకి మార్చగా ఆ విభాగం ఉన్నతాధికారుల తోడ్పాటుతో రెండు గదుల్లో ఇంటర్నెట్ కనెక్షన్‌తో 17 కంప్యూటర్లను అనధికారికంగా ఏర్పాటు చేసుకున్నారు. వ్యక్తుల సమాచారాన్ని రహస్యంగా, అనధికారికంగా, చట్ట విరుద్ధంగా సేకరించడమే కాక స్వయంగా పర్యవేక్షించినట్లు కచ్చితమైన ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఎన్నికల ఫలితాలు విడుదలైన మరుసటి రోజే ఎస్ఐబీ కార్యాలయంలో సీసీ కెమెరాలు బంద్ చేయించి, టెక్నీషియన్ సాయంతో కంప్యూటర్లలోని డేటా, కీలక వివరాలు కాపీ చేసుకుని, హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేసి కాల్చివేశారు. తనపై అనుమానం రాకుండా కొత్త హార్డ్ డిస్క్‌లను ఏర్పాటు చేసినట్లు విచారణలో తేలింది. కాగా, చెప్పినట్లు చేసినందుకు 'అద్భుతమైన పనితీరు' కింద నిరుడు మార్చిలో ప్రణీత్‌కు డీఎస్పీగా పదోన్నతి ఇచ్చారు. దీనిపై ఆయన బ్యాచ్‌మేట్స్, ఉన్నతాధికారులు సైతం ఆశ్చర్యపోయినట్లు తెలిసింది. మరోవైపు ట్యాపింగ్‌లో కొందరు అధికారులకూ పాత్ర ఉన్నట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. ప్రణీత్ తర్వాత వీరినీ విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం మేరకు ఈ కుట్రలో ఎవరి పాత్ర ఎంత..? అనేది దానిపై దర్యాప్తు చేస్తున్నారు. కేసు సంచలనంగా మారుతుండడంతో ప్రణీత్‌కు సహకరించిన ఉన్నతాధికారుల్లో గుబులు మొదలైంది.

సీఎం సార్... మా మొర ఆలకించండి!

» ఆర్ అండ్ బీలో సర్వీస్ రూల్స్ ఖరారు చేయండి
» సీఎం రేవంత్‌కు, మంత్రి కోమటిరెడ్డికి ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్ అంశాన్ని పరిష్కరించాలని ఆ శాఖ ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. గత ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, దాంతో తమకు పదోన్నతులు వచ్చినా అవి తాత్కాలికమే కావడంతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ స్థాయి హోదాలోనే పదవీ విరమణ చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆర్ అండ్ బీ లో పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్‌ను పరిష్కరిస్తే దాదాపు 300 నుంచి 400 మంది ఉద్యోగులకు పదోన్నతులు కలుగుతాయన్నారు. వాస్తవానికి ఆర్ అండ్ బీ పదోన్నతుల అంశం ఆంధ్రప్రదేశ్ నుంచి రావాల్సిన సీనియారిటీ జాబితాపై ఆధారపడి ఉన్నప్పటికీ సర్వీస్ రూల్స్ తేలితే కిందిస్థాయి పదోన్నతులు ఒక కొలిక్కి వస్తాయని ఉద్యోగులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల్లో సర్వీస్ రూల్స్ పూర్తయ్యాయని, తమ శాఖలోనూ అందుకు సంబంధించిన ప్రక్రియ మొత్తం పూర్తయినా గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పెండింగ్‌లో ఉండిపోయిందని పలువురు ఉద్యోగులు 'ఆంధ్రజ్యోతి'తో అన్నారు. కాగా సర్వీస్‌రూల్స్‌ను ఖరారు చేస్తే ఆర్ అండ్ బీలో జరిగిన పునర్వ్యవస్థీకరణతో ఏర్పడిన కొత్త కార్యాలయాలకు సిబ్బంది పూర్తిస్థాయిలో వచ్చే అవకాశం ఉంటుందన్నారు.

తవ్విన కొద్దీ బయటపడుతున్న

అక్రమ పౌరసత్వాలు!

» తాజాగా 125 పెరిగిన సంఖ్య.. 24 మంది అరెస్టు

హైదరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): విదేశీయులకు అడ్డదారుల్లో పౌరసత్వం ఇచ్చిన కేసులో సీఐడీ దర్యాప్తును ముమ్మరం చేసింది. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించి.. నకిలీ గుర్తింపు, విద్య, ఇతర ధ్రువీకరణ పత్రాలు పొంది.. వాటి ఆధారంగా పాస్‌పోర్టులు పొందిన వారి సంఖ్య తొలుత 95గా గుర్తించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు అనుబంధంగా మరికొన్ని చోట్ల ఎఫ్ఐఆర్‌లు నమోదవుతుండడం.. ఈ ముఠాలకు పశ్చిమబెంగాల్‌లోని ఫేక్ సర్టిఫికెట్ల గ్యాంగ్‌తో లింకులను సీఐడీ నిర్ధారించింది. కొత్తగా మరో 30 మంది ఇలా అక్రమంగా పాస్‌పోర్టులు తీసుకున్నట్లు గుర్తించారు. దీంతో.. నకిలీ పత్రాలతో పౌరసత్వాన్ని పొందిన విదేశీయుల సంఖ్య 125కు చేరింది. చెన్నైకి చెందిన పాస్‌పోర్టు ఏజెంట్ మురళీధరన్ రాధ ఈ కేసులో కీలకంగా వ్యవహరించినట్లు తేల్చారు. మరింత లోతుగా దర్యాప్తు చేస్తే.. ఈ సంఖ్య మరింత పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. కాగా.. ఈ కేసులో సీఐడీ ఇప్పటి వరకు 24 మందిని అరెస్టు చేసింది. విదేశాలకు వెళ్లినట్లు గుర్తించిన వ్యక్తుల వివరాలను ఇప్పటికే ఇమిగ్రేషన్, పాస్‌పోర్టు అధికారులు అందజేశామని, వారిని భారత్‌కు రప్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయని సీఐడీ అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు అరెస్టయిన వారిలో హైదరాబాద్‌కు చెందిన ఫేక్‌సర్టిఫికెట్ల తయారీదారుడు అబ్దుల్ సత్తార్, డి.అశోక్‌రావు, మరియప్పన్, మునీందర్, చాంద్‌ఖాన్, హబీబుల్లా జైలులో ఉండగా.. మిగతా వారు బెయిల్‌పై బయటకు వచ్చారు.

ఏపీలో బీజేపీకి 6 ఎంపీ, 10 అసెంబ్లీ సీట్లు

» 144 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాల్లో టీడీపీ పోటీ
» 8 గంటలపాటు మూడు పార్టీల నేతల భేటీ

అమరావతి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): పొత్తుల్లో ఎవరికి ఎన్ని సీట్లు అనే అంశంపై టీడీపీ, జనసేన, బీజేపీ తుది నిర్ణయానికి వచ్చాయి. సోమవారం టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, బీజేపీ ప్రతినిధులుగా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ఎంపీ బైజయంత్ పాండే సుమారు 8 గంటలు చర్చలు జరిపారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఈ భేటీ జరిగింది. అనంతరం... ఏ పార్టీ ఎన్ని సీట్లలో పోటీ చేయనున్నదీ వివరిస్తూ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. దీని ప్రకారం... తెలుగుదేశం పార్టీ 17 పార్లమెంటు, 144 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుంది. జనసేన రెండు లోక్‌సభ, 21 అసెంబ్లీ స్థానాల్లో బరిలో దిగనుంది. ఇక... బీజేపీ ఆరు పార్లమెంటు, పది అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుంది. పొత్తుల్లో భాగంగా బీజేపీ, జనసేనకు కలిపి 8 పార్లమెంటు, 30 అసెంబ్లీ స్థానాలను ఇవ్వాలని తొలుత భావించారు. ఇప్పుడు... అసెంబ్లీ స్థానాల సంఖ్య 31కి పెరిగింది. తొలుత జనసేనకు 24 అసెంబ్లీ, మూడు పార్లమెంటు సీట్లు ఇచ్చారు. బీజేపీతో పొత్తు అనంతరం జనసేన ఒక ఎంపీ స్థానాన్ని, 3 అసెంబ్లీ స్థానాలను త్యాగం చేయాల్సి వచ్చింది. టీడీపీ కూడా ఒక అసెంబ్లీ స్థానాన్ని తగ్గించుకోవాల్సి వచ్చింది.

వివేకా హత్య కేసులో శివశంకర్‌రెడ్డికి బెయిల్

» సీబీఐ కోర్టు అనుమతి లేకుండా ఆంధ్రలో అడుగుపెట్టొద్దు
» రెండు పూచీకత్తులు సమర్పించాలి: తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): సీఎం జగన్మోహన్‌రెడ్డి చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక నిందితుడు (ఏ-5) దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు సోమవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో అధిక శాతం సాక్షులు ఉన్న ఆంధ్ర రాష్ట్రంలోకి సీబీఐ కోర్టు అనుమతి లేకుండా ప్రవేశించరాదని స్పష్టం చేసింది. రూ.2 లక్షల వ్యక్తిగత బాండ్, రెండు పూచీకత్తులు సమర్పించాలని.. ప్రతి సోమవారం హైదరాబాద్ సెంట్రల్ క్రైం స్టేషన్ (సీసీఎస్)లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. పిటిషనర్ సీబీఐ కోర్టులో పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని.. దర్యాప్తునకు సహకరించాలని పేర్కొంది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ సోమవారం ఆదేశాలిచ్చారు. శివశంకర్‌రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను గతేడాది సెప్టెంబర్లో హైదరాబాద్ సీబీఐ కోర్టు కొట్టివేసింది. ఈ హత్య కేసులో 2021 నవంబర్ నుంచి జైల్లో ఉంటున్నానని.. సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాలను కొట్టేసి బెయిల్ మంజూరు చేయాలని ఆయన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ మేరకు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. ఆయన సాక్షులను ప్రభావితం చేస్తే సీబీఐ లేదా సునీతారెడ్డి ఆయన బెయిల్ రద్దుచేయాలని కోరవచ్చంటూ విచారణను ముగించింది.

జేబీబీ పార్టీలో చేరిన కోడికత్తి శ్రీను

» అమలాపురం నుంచి ఎన్నికల బరిలోకి...

విజయవాడ(ఆంధ్రజ్యోతి), ముమ్మిడివరం, మార్చి 11: జనిపల్లి శ్రీనివాసరావు(కోడికత్తి శ్రీను) రాజకీయ రంగప్రవేశం చేశారు. సోమవారం ఆయన జై భీమ్‌రావ్ భారత్ పార్టీలో చేరారు. విజయవాడలోని ఆ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం ఠాణేలంక పెదపేటలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సమాజంలో సామాన్యులకు న్యాయం జరిగే వరకు తాను పోరాటం సాగిస్తానని ప్రకటించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నా అవి సక్రమంగా అర్హులకు చేరడం లేదన్నారు. అమలాపురం అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు.

మా కుటుంబం త్వరలోనే టీడీపీలోకి: మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 11: రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కలయికతో అద్భుతాలు జరుగడం ఖాయమని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లాలో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేసే విధంగా కృషిచేస్తానని తెలిపారు. సోమవారమిక్కడ ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తన కుమారుడు రాఘవరెడ్డితో కలిసి తాను పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm | జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
Asian cine ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00am | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.15pm



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.15am | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40am
PVR సినిమాస్ - ఎర్రమంజిల్ 10.35am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
జీవీకే - మదీనాగూడ 10.55am | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
నెక్లెస్ సత్య - కావాడిగూడ 10.25am | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీనివాస టాకీస్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15
మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30
లక్ష్మీకళ సినీప్రైడ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40
సినిమాస్ - చందానగర్ 10.00,7.15,10.30
తాళ్లూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm | విశ్వేశ్వ ఎ/సి - కాటేదాన్ 2.15pm

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

భీమారం, ఫిబ్రవరి 11: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మోత్కురావుపేట, రత్నాలపల్లె, రాజలింగపేట గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్య ల పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండలంలోని గోవిందారంలో నిర్మించనున్న పల్లె దవాఖానా నిర్మాణానికి ఆది శ్రీనివాస్ భూమిపూజ నిర్వహించారు. ప్రజారోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం భీమారం మండల కేంద్రంలోని భీమేశ్వరస్వామి జాతర మహోత్సవంలో ఆది శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఆయన వెంట జడ్పీ వైస్ ఛైర్మన్ హరిచరణ్ రావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల, మార్చి 11: ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో బల్దియా ఛైర్మెన్ అన్నం లావణ్య - అనిల్ అధ్యక్షతన జరుగగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 13 అంశాలతో కూడిన ఎజెండాను అధికారులు సభ్యుల ముందు ఉంచంగా వాటిపై కొంత చర్చ జరిగింది. అనంతరం ఎజెండా అంశాలను సభ్యులు ఎకగ్రీ వంగా తీర్మానం చేసి అమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి టీయూఎఫ్‌డీసీ నిధులు విడుదల కోసం ప్రయత్నం చేస్తున్నానని ఆ నిధులతో మున్సిపల్‌లోని వార్డు అభి వృద్ధికి కృషి చేస్తానన్నారు. రంజాన్ పండుగతో పాటు వచ్చే వేసవిలో నీటి సమస్య లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో వైస్ ఛైర్మెన్ గడ్డమీది పవన్, కమిషనర్ తిరుపతి, డీఈఈ అభి నయ్, ఏఈ లక్ష్మి, టీపీఓ ప్రవీణ్, టీపీఎస్ రమ్య, జేఏఓ శివకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, వార్డు, కో అప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

రాయికల్, ఫిబ్రవరి 11: రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వి నియోగం చేసు కోవాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం రాయికల్ లయన్స్ క్లబ్ అధ్వ ర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రి వైద్యులతో పట్టణంలోని బాలుర పాఠశాలలో ఉచిత కం టి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 250 మందికి కంటి పరీక్షలు చేయగా, 150 మందికి కంటి ఆపరేషన్ కోసం గుర్తించారు. పద్మశాలి సేవా సంఘంలో నిర్వహిస్తున్న ఆక్యుప్రెషర్ థెరపీ చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూం, సిబ్బంది ప్రభాకర్, లయన్స్ క్లబ్ డీసీలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, అధ్యక్షుడు కొమ్ముల ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోసారపు శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, కనపర్తి శ్రీనివాస్, దివాకర్, నవీన్, శ్రీనివాస్, రాంప్రసాద్,సుదర్శన్, రంజిత్, గోపాల్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

మహిళ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా గాయత్రి

కోరుట్ల, మార్చి 11: కోరుట్ల పట్టణానికి చెందిన నీలి గాయత్రి బీజేపీ మహిళ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ప్రకటించారు. ఈ మేరకు నియామకం పత్రం పంపినట్లు, ఆదివారం జరిగిన రాష్ట్ర మహిళ మోర్చా సమావేశంలో నీలి గాయత్రిని రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రకటించినట్లు పార్టీ వర్గాలు సోమవా రం తెలిపాయి. తన నియామకానికి సహకరిం చిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ప్రభారీ రమణీ, నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, జిల్లా మహిళ మోర్చా కార్యదర్శి పూర్ణిమ చౌదరి, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు నందన్ రావు, పీసరి నర్సయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా శివాలయ వార్షికోత్సవం

కోరుట్ల రూరల్, మార్చి 11: మండలంలోని కల్లూర్ గ్రామంలోని శివాలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో వేదపండితుడు భరద్వాజ్ శర్మ మంత్రోచ్చరణ మధ్య ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రత్యేకంగా అలంకరించిన శివపార్వతులను పల్లకిలో ఉంచి శోభా యాత్ర నిర్వహించారు. అనంతరం శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పూజలో పాల్గొన్నారు. గ్రామస్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనతడుపు అంజయ్య, ఎంపీటీసీ లత - రమేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, REDDY KARRA VENUGOPAL S/O. SATYANARAYANA REDDY, R/O. H.NO. 8-25/6, SRIRAMULAPALLY, KODIMIAL, JAGITYAL. HAVE CHANGED MY NAME AS "KARRA VENUGOPAL REDDY" S/O. SATYANARAYANA REDDY.

AJK-15067

సేల్స్ గర్ల్స్ కావలెను

మా షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. సంప్ర : న్యూ స్టార్ గార్మెంట్స్, అస్లామి సిటీ సెంటర్, రాజీవ్ చౌక్, కరీంనగర్. సెల్ : 95150 80148

AJK-185666

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640

జగిత్యాల :- సెల్: 99854 11262

మెట్‌పల్లి :- సెల్: 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

కేసీఆర్ మళ్లీ సీఎం అయి ఉంటే..

రాష్ట్రాన్ని ఏపీకి తాకట్టు పెట్టేవారు



మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతికి కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న జీవన్ రెడ్డి

జగిత్యాల, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ మరోమారు సీఎం అయి ఉంటే రాష్ట్రాన్ని ఏపీకి తాకట్టు పెట్టేవారని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆ రోపించారు. సోమవారం పట్టణంలోని అంగడి బజార్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవల జరిగిన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెబల్‌గా పోటీ చేసి కాంగ్రెస్ సభ్యుల మద్దతుతో గెలుపొందిన అడువాల జ్యోతి లక్ష్మణ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు చదువుల తిరుపతమ్మ, కోటేశ్వర్‌రావు, మల్లవ్వ, తిరుమలయ్య, ఆడెపు సత్యం తదితరులకు ఎమ్మెల్సీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడారు. కాళేశ్వరం అవినీతితో రాష్ట్రం పరువు పోయిందన్నారు. కృష్ణానది జలాల కేటాయింపుపై ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేంద్రాన్ని ఒప్పించడానికి ఉద్యమిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని బావించి పలువురు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం వేతన సవరణ చేయడాన్ని స్వాగతిస్తూ ఎమ్మెల్సీని పలువురు ఆర్టీసీ ఉద్యోగులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన ప్రక్రియ పునరుద్దరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ టీఎంయూ నాయకులు శంకర్‌రెడ్డి, రాములు, చంద్రన్న, రమణ, చంద్రయ్య పాల్గొన్నారు.

● జగిత్యాల రూరల్ మండలం రఘురాముల కోటలో ఎస్సీ మాల, మాదిగ సంఘ భవనాలకు రూ. 10 లక్షలు మంజూరు చేస్తూ పత్రాలను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పంపిణీ చేశారు. రాయికల్ మండలం అయోధ్య గ్రామంలో యాదవ, రెడ్డి కమ్యూనిటీ, ఎస్సీ మాల, మాదిగ, మున్నూరు కాపు కుల సంఘ భవనాలకు ఒక్కోదానికి రూ. 3 లక్షలు నిధులు సమకూర్చు తున్నట్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రకటించారు. పట్టణంలోని కృష్ణానగర్‌కు చెందిన సిరిపురం మహేందర్, నిరం జన్‌లు సోమవారం ఎమ్మెల్సీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

● జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా బింగి సుమను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వు పత్రాలను సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అందించారు. పట్టణంలోని ఇందిరాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో వాణినగర్ కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్ బింగి సుమ రవికి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత ఉపాధి కోసం కాళ్లు పట్టుకుంటా

● కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ● మెగా జాబ్ మేళాకు 3500 మంది హాజరు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి, మార్చి, 11 : ఎన్నికల సమయంలో ఓట్ల కోసం కొందరూ కాళ్ల పట్టుకుంటారు, కానీ నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించడం కోసం తాను కాళ్ల పట్టుకుంటానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం నియోజక వర్గంలోని యువతకు ఉపాధి కల్పించడానికి మెట్‌పల్లిలోని వెంకటరెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాను కార్యక్రమాన్ని ఎంపీపీ మారు సాయిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రానావేణి సుజాత-సత్యనారాయణలతో కలిసి జ్యోతి ప్రజ్వాల చేసి ప్రారంభించారు. ఉద్యోగం సాధించిన వారికి నియమాక పత్రాలను అందజేశారు. యువతకు ఉపాధి కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతీ, యువకులకు ఉపాధి కల్పించడానికి మెగా జాబ్ మేళాను నిర్వహించామన్నారు. జాబ్‌మేళాకు సుమారు 3500 మంది హాజరైనారని, ఇందులో నుంచి 2000 మందికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. ఉద్యోగం రానీ వారు అధైర్యపడకుండా భవిష్యత్‌లో మరిన్ని జాబ్ మేళాలతో పాటు, వ్యాపార అవకాశాలు కల్పిస్తామన్నారు. వ్యాపారం చేయడానికి రుణ సౌకర్యాలు కల్పించే విధంగా బ్యాంకు మేనేజరులతో సమావేశం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తనను నమ్మారు కాబట్టే ఎన్నికల్లో తనను గెలిపించారని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అగండి పురుషోత్తం, బంగారు కాళ్ల కిషోర్, మాజీ సర్పంచు పీసు తిరుపతిరెడ్డి, నాయకులు నల్ల తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాజాగంగారాం, వెంకటేష్, రాంరెడ్డి, శ్రీనివా స్‌రెడ్డి, వివిధ కంపెనీ ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

గోదాంలను సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల రూరల్ : రైతుల ప్రయోజనాల కోసం గత ప్రభుత్వ నిర్మాణం చేసిన గోదాంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. సోమవారం మండలంలోని నాగులపేట గ్రామంలో ఎఖీన్‌పూర్ సింగిల్ విండో పరిధిలో నూతనంగా నిర్మాణం చేసిన గోదాంను సింగిల్ విండో చైర్మన్ నర్సరెడ్డి, రైతు సమన్వయ కమిటీ జిల్లా మాజీ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ చీటి స్వరూప-చీటి వెంకటరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడారు. రైతు ప్రయోజనాల కోసం మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలను రూపొందించి అందించాడని అన్నారు. రైతు బంధు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

'మోదీని విమర్శించడం సరికాదు'

ధర్మపురి, మార్చి 11: ప్రపంచ దేశాలు నరేంద్ర మోదీని గుర్తిస్తే కేవలం ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించడం సరికాదని బీజేపీ నాయకులు అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మోదీ కుటుంబం దేశ ప్రజల కుటుంబం అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ నరేంద్ర మోదీకి కుటుంబం లేదని విమర్శించిన కాంగ్రెస్ నేతలు కపట బుద్దిని బహిర్గతం చేశారని విమర్శించారు. బీజేపీ ధర్మపురి మండల అధ్యక్షులు సంగెపు గంగారాం, పట్టణ అధ్యక్షులు బెజ్జారపు లవణ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్, ఓబీసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజరాజేశ్వర స్వామి రథోత్సవం

రాయికల్, ఫిబ్రవరి 11: మండలంలోని అల్లీపూర్ గ్రామంలో సోమవారం రాజరా జేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేద బ్రాహ్మణులు ఉత్సవమూ ర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి రథంపై ఉంచారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు గ్రామ పురవీధుల గుండా రథాన్ని లాగి మొక్కులు చెల్లించుకున్నారు.

పాఠశాలకు ఉచిత విద్యుత్‌పై హర్షం

ధర్మపురి, మార్చి 11: పాఠశాలకు ఉచిత విద్యుత్, సర్వీస్ పర్సన్స్ ఇవ్వడం పట్ల టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షుడు గజభీంకార్ గోవర్ధన్, రాష్ట్ర కార్యదర్శి దాసరి భీమయ్య ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్‌ను నియమిస్తామని ఉద్యోగుల, ఉపాధ్యాయులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం ద్వారా విద్యను ఉన్నత స్థాయికి తీసుక వెళ్లే విధంగా ఉన్నాయన్నారు. టీఆర్‌టీఎఫ్ ధర్మపురి మండల అధ్యక్షుడు బండారి సతీష్, ప్రధాన కార్యదర్శి బైరిశెట్టి ధర్మేందర్ పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

మల్యాల, మార్చి 11: మండలంలోని బల్వంతాపూర్ కాశీనగర్‌కు చెందిన ఓ గర్భిణి 108అంబులెన్స్‌లో పండంటి బిడ్డకు ప్రసవించింది. షేక్ హసీనాబీ అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. దీంతో అంబు లెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగానే నొప్పులు అధికం కాగ అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ ఎస్.జ్యోతి, పైలట్ అనిల్‌కుమార్ వైద్య సేవలు అందించారు. దీంతో ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఈఎంటీ జ్యోతి తెలిపారు.

యువతి వివాహానికి చేయూత

మల్యాల, మార్చి 11: మల్యాల మండల కేంద్రంకు చెందిన మల్యాల శిరీష అనే యువతి తల్లిదండ్రులు ఇటీవల మృతి చెందగా ఆమె వివాహానికి తన అక్కలు ఈ నెల 13న ఏర్పాట్లు చేశారు. పేద కుటుంబం కావడంతో మల్యాల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కం వినయ్ కొంత చేయూతగా నిలిచాడు. తన వంతుగా 50కిలోల బియ్యంతో పాటు పట్టుచీర అందించాడు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి కోర్టు మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్

మెట్‌పల్లి, మార్చి, 11 : జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి కోర్టు మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ సూచించారు. సోమవారం మెట్‌పల్లి కోర్టులో న్యాయవాదులు, పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 16న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు, సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, వరకట్నం, మెయింటనెన్స్, గృహ హింస, భూ తగాదాల కేసులను రాజీ మార్గంతోనే పరిష్కరించుకోవాలన్నారు.

రాజీ మార్గంతో కేసులను పరిష్కరం చేసుకుంటే సమస్యలు తొలిగిపోతాయన్నారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, పబ్లిక్ ప్రాసి క్యూటర్ మాధవి, సీఐ నవీన్‌కుమార్, ఎస్సైలు చిరంజీవి, కిరణ్‌కుమార్, అనిల్, న్యాయవాదులు వెంకటనర్సయ్య, వెంకటస్వామి, హఫీజ్, సుధాకర్, సత్యం, భానుమూర్తి, అశోక్, శెట్టి రాజు, పాల్గొన్నారు.

ఆలయాల హుండీ లెక్కింపులు



పెగడపల్లిలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

ధర్మపురి, మార్చి 11: ధర్మపురి క్షేత్ర సమీపంలో గల శ్రీ అక్కపెల్లి రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు సోమవారం నిర్వహించారు. హుండీ ద్వారా రూ 2,22,400 ఆదాయం లభించింది. అలాగే 1.5 గ్రాముల మిశ్రమ బంగారం, 335 గ్రాముల మిశ్రమ వెండి, 4 విదేశీ నోట్లు లభించాయి. ఈ సంవత్సరం హుండీ, టిక్కెట్లు ద్వారా మొత్తం ఆదాయం రూ 4,21, 687 లభించింది. గత ఏడాది కన్న రూ 19,198 అధికంగా ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు సీపతి సత్యనారాయణ, గంగారెడ్డి, రాజయ్య, లక్ష్మి, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

పెగడపల్లి: మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయం మహాశివరాత్రి జాతర ఆదాయం రూ. 11 లక్షల 94 వేల 243 సమకూరినట్లు ఆలయకమిటీ చైర్మన్ భూమాడి గంగారెడ్డి తెలిపారు. మహాశివరాత్రి పురస్కరించుకుని ఈ నెల 6 నుంచి 9 వరకు నాలుగు రోజుల పాటు జాతర బ్రహ్మోత్సవాలు జరుగగా సోమవారం ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. టెంకాయ, బెల్లం దుకాణాల నిర్వహణ ద్వారా రూ. 1,66,116, లడ్డు, పులిహోర విక్రయాల ద్వారా రూ. 1,14,116, హుండీ ద్వారా రూ. 2,51,719, చందాలు, కట్నాలు, ఆర్జిత సేవా టికెట్ల విక్రయాల ద్వారా రూ. 6,62,294 ఆదాయం వచ్చి నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ గంగారెడ్డి, కార్యదర్శి భైర పోచయ్య, తాజా మాజీ సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, ఎంపీటీసీ బొమ్మెన జము నస్వామి పాల్గొన్నారు.

వెల్గటూర్: కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామి ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. ఆరు నెలలకు గాను హుండీ ద్వారా రూ.4,40,309 ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి తెలిపారు. మహా శివరాత్రి రోజున వివిధ టికెట్ల ద్వారా రూ.1,00,900 లభించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సుజాత, కానిస్టేబుల్ ఆదిల్, ఆలయ అర్చకులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మ, అన్వేష్ శర్మ, సిబ్బంది మధుకర్, లక్ష్మీనారాయణ, బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు, శ్రీహర్ష డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సిబ్బంది నిర్లక్ష్యం వీడాలి

కొడిమ్యాల, మార్చి 11 : ఉపాధిహామీ సిబ్బంది నిర్లక్ష్యం విడనాడాలని అదనపు డీఆర్‌డీవో, ప్రిసైడింగ్ ఆఫీసర్ మదన్‌మోహన్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేట్టిన పనులపై 14వ సామాజిక తనిఖీ ప్రజా వేదికను అధికారులు నిర్వహించారు. అనంతరం అదనపు డీఆర్‌డీవో మాట్లాడుతూ మస్టర్ నిర్వహణలో, సంతకాల సేకరణలో తప్పులు లేకుం డా చూడాలన్నారు. 14వ సామాజిక తనిఖీలో ఫైన్ల, రికవరీలో 57వేల 717 రూపాయలను వారం రోజుల్లో జమచేయాలన్నారు. పంచాయతీ కార్యద ర్శులకు 25068 రూపాయలు, జీపీలకు 18407 రూపాయలు, ఫీల్డ్ అసిస్టెంట్లకు 1708 రూపాయలు, కంప్యూటర్ ఆపరేటర్‌కు 4541 రూపాయలు, టీఏకు 1000 రూపాయలు తేలిందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో చిన్నయ్య, అసిస్టెంట్ డీపీవో దేవేందర్‌రెడ్డి, అంబర్స్‌మెంట్ పర్సన్ కృష్ణారెడ్డి, క్వాలీ కంట్రోల్ ఆఫీసర్ ప్రసాద్, ఎంపీడీవో స్వరూప, జడ్పీటీసీ ప్రశాంతి, ఎస్.ఆర్.పీ తిరుపతి, ఉపాధ్యక్షుడు ప్రసాద్, ఎంపీటీసీ జగన్‌మొహన్‌రెడ్డి, ఎంపీవో ప్రవీణ్, ఏపీవో సతీష్, ఈసీ రమాపతి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని సమావేశాలెందుకు..?

పెగడపల్లి మండల సర్వసభ్య సమావేశం

పెగడపల్లి, మార్చి 11 : సమస్యలు పరిష్కరించకుండా మూడు నెలలకో మారు సర్వసభ్య సమావేశాలు నిర్వహించి ప్రయోజమేంటి అంటూ పలువురు ఎంపీటీసీ సభ్యులు సభలో నిలదీశారు. పెగడపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ గోళి శోభాసురెందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి పలువురు అధికారులు గైర్హాజరు కాగా, హాజరైన అధికారులు సైతం గత సమావేశంలో లేవనెత్తిన అంశాల గూర్చి స్పష్టమైన సమాధానాలు ఇవ్వకపోవడంతో ల్యాగలమర్రి ఎంపీటీసీ మందపెల్లి అంజయ్య, ఎల్లాపూర్ ఎంపీటీసీ కొత్తపల్లి రవీందర్‌లు ఇప్పటివరకు మేము లేవనెత్తిన ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదు మా పదవీ కాలం ముగిసిపోతుంది కదా ఇలాంటి సమావేశాల నిర్వహణతో ప్రయోజనమేంటో చెప్పాలని నిలదీశారు. విద్య, పశువైద్య శాఖ, మహిళా సంఘాల అధికారులు రాకుండా కార్యాలయ సిబ్బందిని పంపడం పట్ల సభ్యులు అసహనం వ్యక్తం చేస్తూ మండల సమావేశా లంటే చిన్నచూపెందుకని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పథకం ప్రారంబమై ఐదేండ్లవుతున్నా మండలం లోని ఏ ఒక్క గ్రామానికి తాగు నీటి సరఫరా లేదని ఇప్పటికయినా ప్రత్యామ్నా య మార్గాలు ఆన్వేశించి ఈ వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని పలువురు సభ్యులు కోరారు. ఎంపీపీ గోళి శోభాసురెందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు చిత్తశుద్దితో పనిచేసి తాగునీటి కొరత నెలకొనకుండా చూడాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీవో రాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో మహేందర్, సూపరిండెంట్ చక్రధర్, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, విండో చైర్మన్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

రంజాన్ మాసం వసతులు కల్పించాలని వినతి

రాయికల్, ఫిబ్రవరి 11: మంగళవారం నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానున్న దృష్ట్యా రాయికల్‌లో తగిన వసతులు కల్పించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్‌కు పట్టణ కాంగ్రెస్ పార్టీ ముస్లిం నాయకులు వినతి పత్రం సమర్పించారు. పట్టణంలో మసీదులకు వెళ్లేదారిలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, నీటి సరఫరాను కల్పించాలని, ప్రతి మసీదు ఆవరణలో ఎల్ఈడీ బల్బును అమర్చాలని, కబరస్తాన్‌లో పిచ్చి మొక్కలను తొలగించాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో మహ్మద్ షాకీర్, ముస్తాక్ అహ్మద్, మున్నా, మహ్మద్ అబ్దుల్ ఖలీమ్, సోహైల్, సల్మాన్, అబ్బు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

ఇబ్రహీంపట్నం, మార్చి 11: అక్రమంగా ఇసుక రవాణ చేస్తే చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ హెచ్చరించారు. మల్లాపూర్ మండలం ఒబులపూర్ గోదావరి నుంచి కోజన్‌కొత్తూర్ గ్రామానికి చెందిన దొడ్ల బాజన్న అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

వ్యాపారస్థులు తప్పని సరిగా లైసెన్స్‌లు తీసుకోవాలి

మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి, మార్చి, 11: మెట్‌పల్లి పట్టణంలోని వ్యాపారస్థులు తప్పని సరిగా లైసెన్స్‌లు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని కాలం చెల్లిన ఐస్ క్రీమ్‌లు విక్రయిస్తున్న సమచారం మేరకు కమిషనర్ ఆదేశాల మేరకు సానిటరీ అధికారులు ఐస్ ఫ్యాక్టరీలు, బండ్లులను తనిఖీలు చేశారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న కిరాణా షాపులపై దాడులు నిర్వహించి జరిమనా విధించారు. ఐస్ క్రీమ్‌లు తయారు చేసే ఫ్యాక్టరీల్లో శుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఐస్‌తో తయారు చేయాలని, కాలంచెల్లిన వాటిని విక్రయించిన, పరిశుభ్రత పాటించక పోయినా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సానిటర్ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీరు మారు విష్ణువర్ధన్ రెడ్డి, సిబ్బంది ముజీబ్, నాయక్, నరేష్, అశోక్, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

కోరుట్ల, మార్చి 11: పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణను సోమవారం కోరుట్ల ట్రస్మా సభ్యులు ఘనంగా సన్మానించారు. వారం క్రితం సత్యనారాయణ రాష్ట్ర ట్రస్మా ఉపాధ్యక్షుడిగా ఎకగ్రీవంగా ఎన్నికకాగా ట్రస్మా సభ్యులు ఆయనను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కోరుట్ల ట్రస్మా సభ్యులు బండి మహాదేవ్, చౌకి రమేష్, కూడెల్ రాజేంద్రప్రసాద్, దీపక్, బారీ, శంకర్ శర్మ, వెంకట సిదార్థ, నాగభూషణం, దామెదర్, సుకుమార్ పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం

కోరుట్ల రూరల్, మార్చి 11: క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంత రాజం అన్నారు. సోమవారం మండలంలోని అయిలాపూర్‌లో అయిలాపూర్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతి పంపిణీ చే శారు. ఫైనల్ మ్యాచ్ వెంపేట, రాయికల్ జట్ల మధ్య జరుగగా వేంపేట జట్టు ప్రథమ స్థానంలో నిలువగా రాయికల్ రెండో స్థానంలో నిలించింది. విన్నర్ జట్టుకు ఎస్ఆర్‌ఐ దావ్వనపల్లి రాధాకృష్ణ రూ. 20,000 నగదు, రన్నర్ జట్టుకు రూ. 10,000 నగదును అందించంగా కాంగ్రెస్ నాయకుడు కొంతం రాజంనిర్వహకులు విజేతకు ట్రోఫీని అందించారు.

ఆర్డీవోకు సన్మానం

కోరుట్ల, మార్చి 11 : కోరుట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో ఆనంద్ కుమార్‌ను సోమవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ 2024 డైరీని అందించి, అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, సభ్యులు హన్మంత రెడ్డి, గౌరిశెట్టి విశ్వనాథం, పబ్బా శివానందం, రాజ్‌మోహన్, సైపోద్దిన్, లక్ష్మి, నారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

మెట్‌పల్లి రూరల్, మార్చి, 11: కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అరు గ్యారంటీలతోనే పేదలకు న్యాయం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దం రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొండ్రికర్ల గ్రామంలోని విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లుల అధికా రులతో కలిసి ఆయన అందజేశారు. ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం అందజేస్తుందన్నారు. సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పెగడపల్లి ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ

పెగడపల్లి, మార్చి 11 : పెగడపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా గొల్లపల్లి ఎంపీడీవో రాంరెడ్డికి పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. పెగడపల్లి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి విదేశీ పర్యటన నిమిత్తం నెల రోజులు సెలవుపై వెళ్లగా గొల్లపల్లి ఎంపీడీవో రాంరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించగా ఎంపీవో మహేందర్, సూప రిండెంట్ చక్రధర్, కార్యాలయ ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు..